తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08 | శనివారం
22 ఫిబ్రవరి 2025
Follow :

# మెడికల్ కాలేజీకి భూమిపూజ

## హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ





**నారాయణపేట బ్యూరో (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని అపక్పల్లి దగ్గర మెడికల్ కళాశాల నర్సింగ్ కాలేజీను స్థానిక ఎమ్మెల్యే చెట్టం పర్ణిక రెడ్డి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఒక మెడికల్, పారామెడికల్, నర్సింగ్ కాలేజీ ప్రారంభించు కోవడం సంతోషం అన్నారు.కేంద్రం తిరస్కరించినా.. మా మంత్రి, అధికారులు తీవ్రంగా ప్రయంత్నించి ఎనిమిది మెడికల్ కాలేజీలకు అనుమతి తీసుకొచ్చారు.మా ప్రభుత్వ చిత్తశుద్ధితో నిబద్దతో పనిచేస్తుందని ఆయన అన్నారు.కాలేజీలో పూర్తి స్థాయి మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందిని,వీటిని మీరు సద్వినియోగం చేసుకోవాలి నిజమైన పేదవాడికి సంక్షేమం చేరినప్పుడే అభివృద్ధి జరిగినట్లు అని బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పారు ముఖ్యమంత్రి అన్నారు.మెడికల్ కళాశాలకు అవసరమయ్యే అవగాహన ఉన్నవారే మీ ఎమ్మెల్యేగా ఉన్నారు. పేదలకు విద్య అందుబాటులోకి తీసుకురావడానికి మా ప్రభుత్వం ఎప్పుడూ ముందంజలో ఉంటుందని అన్నారు. డాక్టర్ వృత్తి ఒక ఉద్యోగం కాదు ఒక బాధ్యత మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో ఆయన సూచించారు.మీరంతా గొప్ప డాక్టర్లుగా రాణిస్తే రాష్ట్రానికి మంచి సేవలు అందించగలరు. యాభై ఏళ్లు ఇక్కడి ప్రజలకు సేవలందించిన చిట్టెం నర్సిరెడ్డి పేరు ఈ కాలేజీకి పెట్టడం సముచితం అని నేను భావిస్తున్న ఆ దిశగా చర్యలు తీసుకోవాలని మా అధికారులకు సూచనలు ఇచ్చారు. ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీతక్క తదితర ఎమ్మెల్యేలు అధికారులు పాల్గొన్నారు.



# నర్సాపూర్ బివిఆర్ఐటీలో ఈ బాహా బగ్గీల పోటీలు

## 19 రాష్ట్రాల నుండి పాల్గొన్న 77 జట్లు

**నర్సాపూర్ ఫిబ్రవరి 21 (జనం సాక్షి )** నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి వి ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కళాశాల లో శుక్రవారం రెండవ రోజు ఈ బాహ బగ్గీల పోటీలు నిర్వహించారు. ఈ బాహ కేటగిరి కోసం సే ఇండియా పోటీలలో రెండవ రోజు సాంకేతిక విషయాలపై పరీక్షలు నిర్వహించారు ఈ పోటీలలో 19 రాష్ట్రాల నుంచి 88 టీమ్ లు దరఖాస్తు చేసుకోగా ఇందులో 77 జట్లు పాల్గొన్నాయి ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ నుంచి 02 మహారాష్ట్ర 23 తమిళనాడు 17 తెలంగాణ 02 కేరళ 07 ఢిల్లీ 01 ఒరిస్సా 02 మధ్యప్రదేశ్ 05 ఉత్తరప్రదేశ్ 03 గుజరాత్ 04 కర్ణాటక 04 ఉత్తరాఖండ్ 01 త్రిపుర 01 కర్ణాటక 04 చతిస్గడ్ 01 చండీఘడ్ 01 జార?ండ్ 01 జమ్ము కాశ్మీర్ 01 హర్యానా 01 ఈ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు మన దేశంలోనే 19 రాష్ట్రాలకు చెందిన ప్రతిష్టాత్మకంగా చెందిన విద్యాసంస్థలు ఐఐటి ఎన్ఐటి పేరుపొందిన యూనివర్సిటీ నుండి 77 జట్ల విద్యార్థుల చేత సొంతంగా డిజైన్ చేసుకొని వచ్చి వారి బగ్గిలతో ఈ బాహ సే ఇండియా 2025 పోటీలో పాల్గొన్నారు ఈరోజు బగ్గిలకు సాంకేతిక తనిఖీలు బ్రేక్ టెస్ట్ వర్షపు తుఫాన్ పరీక్షలు డిజైన్ ఫైనల్స్ ఆవిష్కరణలు ధ్రువీకరణ ద్రోణాచార్య తరణం డైనమిక్ సంఘటనలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విష్ణు విద్యా సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ సెక్రటరీ ఆదిత్య విస్సం సే ఇండియా ఆర్గనైజర్ కమిటీ చైర్మన్ కేసి హెూరా కన్వీనర్ కో కార్డే కార్ సీమోనా ఆడేలినా పో పో వీసి కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దుబె మేనేజర్ బాపిరాజు డిజిఎం కాంతారావు ఏవో సురేష్ ఆయా రాష్ట్రాల విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# డ్రాపౌట్ స్టూడెంట్స్‌పై దృష్టి

## తిరిగి పాఠశాలకు పంపించాలి
## ఉత్తమ ఫలితాలు సాధించాలి
## : జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** 10వ తరగతి చదువు మధ్యలో మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలకు చేర్పించి, ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ హాల్ నందు పోష్ యాక్ట్ 2013 పై జిల్లా స్థాయి అవగాహన సదస్సు, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పిల్లల హక్కుల పరిరక్షణ కోసం అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఓపరేషన్ స్మైల్ విజయవంతంగా కొనసాగుతున్నదని,దీని అమలును మరింత మెరుగుపరిచేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాల కార్మికుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో, విద్యార్థుల తరగతి హాజరు తప్పనిసరి అని, ఈ చివరి నెలలో గైర్హాజరు కాకుండా చూడాలని, విద్యార్థులు చదువును మధ్యలో నిలిపివేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.మధ్యలో చదువు మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పించి, పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించేలా డీసీపీఓ ఫీల్డ్ విజిట్ నిర్వహించి తరగతి హాజరు పెంచాలని సూచించారు.ప్రత్యేక అధికారులు పాఠశాలలను సందర్శించి, విద్యార్థులతో ప్రత్యక్షంగా సమావేశమై, పదవ తరగతి పరీక్షల ప్రాముఖ్యత,విద్య విలువను వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

18 సంవత్సరాలు లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టవిరుద్ధమని,అలా చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం మరియు పరిష్కారం చట్టం - 2013 అనేది ఉద్యోగ ప్రదేశాల్లో మహిళల భద్రత కోసం తీసుకురాబడిన చట్టమని వివరించారు.ప్రతి కార్యాలయంలో ఇంటర్నల్ కమిటీ ఏర్పాటు చేయాలని,లేకపోతే 50,000 రూపాయల జరిమానా విధించబడుతుందని తెలిపారు.అనువల్ రిపోర్ట్ సమర్పణ,ఉద్యోగస్తులకు తగిన శిక్షణ అందించడం,లైంగిక వేధింపుల వ్యతిరేక విధానాన్ని రూపొందించడం వంటి చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు.తదంతరం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగరావు, డిఎస్పి మొగలయ్య,డి డబ్ల్యూ ఓ అధికారి సునంద, డిఎంహెచ్ఓ సిద్ధప్ప, ఆర్ డి ఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## ఈసీ మార్గదర్శకాల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ : కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 21( జనం సాక్షి )** : నిజామాబాద్ కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ , జిల్లాలతో కూడిన కరీంనగర్ శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సంగారెడ్డి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కలెక్టర్లతో వీ.సీ ద్వారా సమీక్ష జరిపిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సదుపాయాలను సరిచూసుకోవాలని అన్నారు. షామియానాలు, తాగునీరు, వీల్ చైర్ వంటి వసతులతో పాటు, ప్రతి పోలింగ్ స్టేషన్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ ఏర్పాట్లపై చేపట్టిన చర్యల గురించి రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు అమలయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు.

పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఓటింగ్ పూర్తి పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేవిధంగా విధులు నిర్వహించాలని హితవు పలికారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ జరపాలని, ఆయా పోలింగ్ కేంద్రాలలో కొనసాగే ఓటింగ్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని అన్నారు. పోలింగ్ ముగిసిన మీదట సాధ్యమైనంత త్వరగా బ్యాలెట్ బాక్సులను కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ పద్మజ రాణి , జడ్పీసీఈఓ జానకిరెడ్డి , సి పి ఓ బాలశౌరి ,ఈ డి ఎస్ సి కార్పోరేషన్ రామాచారి , ఆర్డీఓలు , ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## మఖ్తల్‌లో ఘనంగా తెలుగుభాషా దినోత్సవం



**మక్తల్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**మక్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాలకూరి సోమనాథుడు, పంప, వేమన, సుమతి, నన్నయ, నీతి పద్యాలు, జానపద గీతాలు తెలుగు భాష మాధుర్యాన్ని, ఔన్నత్యాన్ని తెలియజేసే పాటలు, దేశభక్తి గీతాలు ఆలపించి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాష యొక్క ఔన్నత్యాన్ని, రచయిత, కవుల గురించి వివరించి, తెలుగు భాష గురించి శ్రీకృష్ణదేవరాయలు గొప్పగా పొగిడిన దేశభాషలందు తెలుగులెస్స వాక్యాన్ని మనమంతా గర్వంగా చెప్పుకుంటూ మన తెలుగుభాష అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యార్థులు అంత తెలుగు భాషలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని వక్తలు సీ తిరుపతి తెలుగు అధ్యాపకులు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హరిశ్చంద్ర, రమేష్ గౌడ్, నర్సోజి, లింగప్ప, బాలరాజ్, లక్ష్మీకాంత్ రెడ్డి, జహంగీర్, మహేష్, సులోచన, రాజేశ్వరి, నాగేంద్రమ్మ, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిఎండల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**రోజు రోజుకు ఎండలు మండుతున్నాయి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తగిన జాగ్రత్తలు పాటించాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్‌కుమార్ సారథ్యంలో డిపిఆర్ఓ ఆరిఫ్ ఉద్దీన్ అధ్యర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల అధ్యక్షులు మొహమ్మద్ రాహుల్ నైతృత్వంలో శాంతినగర్ హెడక్వార్టర్ లో ఎండ తీవ్రతలో జాగ్రత్తలు పాటించాలని వడదెబ్బ బారిన పడకుండా మనల్ని మనమే రక్షించుకోవాలని ప్రజలకు ఆట పాటలతో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు అధికారులు పాల్గొన్నారు.



## ఆశ్రమాలు ప్రశాంతతకు నిలయాలు

**శోభాయమానంగా శివపార్వతుల పల్లకిసేవ**

**ఆశ్రమ పీఠాధిపతి శివయోగి శివాచార్య మహాస్వామి**





**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 21(జనంసాక్షి):**సమాజంలో ఎంతో మంది ఏదో ఒక సమస్య తో బాధపడుతూ ఉంటారని అలాంటి వారికి ఆశ్రమ ప్రాంగణాలలో ప్రశాంతత చేకూరుతుందని ఆశ్రమ పీఠాధిపతి షటస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివచార్య మహాస్వామి పేర్కొన్నారు. గత తొమ్మిది రోజులుగా సదాశివపేట మండలం తంగడపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ కోటి బిల్వ లింగేశ్వరమఠం, శ్రీ గురు గంగాధర మహా స్వామి ఆశ్రమ ప్రాంగణంలో రోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. భాగవత పురాణం, భజనలు, ప్రవచనాలు బోధించారు. తొమ్మిది రోజులపాటు ఆశ్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. మహంతయ్య స్వామి బోధించిన ప్రవచనాలు, శివపార్వతుల కళ్యాణం, భక్తులను ఆకట్టుకున్నాయి. అలాగే ప్రతిరోజు ఆశ్రమ ప్రాంగణంలో నిర్వహించే ప్రతి కార్యక్రమం మఠం మహేష్ స్వామి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణం, పల్లకి సేవ, మహాస్వామికి తులాభారం కార్యక్రమం నిర్వహించారు. తంగడపల్లి గ్రామానికి చెందిన భక్తులు అప్పగారికి తులాబారంతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు . వివిధ గ్రామాలకు చెందిన భక్తులు నిత్యం భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి శివయోగి శివచార్య మహాస్వామి మాట్లాడుతూ ఆశ్రమాలు ఆధ్యాత్మిక నిలయాలుగా కొనసాగుతున్నాయని అన్నారు. నేటి సమాజంలో మనుషులకు ప్రశాంతత లేకుండా పోతుందని ఆశ్రమాలు , ఆలయాలు సందర్శిస్తే మనసుకు ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు.

## మోడల్ ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి భూమిపూజ



**ఝరాసంగం,ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** మండల కేంద్రమైన ఝరాసంగం లోని తహసీల్దార్ కార్యలయం ముందు భాగంలో మోడల్ ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణముకు శుక్రవారం తహసీల్దార్ తిరుమలరావు, ఎంపిడివో సుధాకర్‌లు భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈమాధవరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకు ద్వారా పొదుపు పథకాలు



**మొగుడంపల్లి, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** సహకార కేంద్ర బ్యాంకు జహీరాబాద్ శాఖ ఆధ్వర్యంలో మొగుడం పల్లి మండల కేంద్రంలో ఫీల్డ్ ఆఫీసర్ దీపక్‌కుమార్ నేతృత్వంలో రైతులకు ఆర్థిక అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా తక్కువ వడ్డీరుణాలు, పొదు పు పథకాలు, డిజిటల్ లావాదేవీలు వంటి అంశాలను వివరించారు. దీపక్‌కుమార్ మాట్లాడుతూ. రైతులకు అనుకూలంగా రుణాలు, భద్ర త కలిగిన పొదుపు పథకాలు సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## ఆల్‌ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నేషనల్ హెడ్‌గా డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి నియామకం

**గోపాల్‌పేట్‌ఫిబ్రవరి21(జనంసాక్షి):**గోపాల్‌పేట్‌మండలంలోని జయన్న తిరుమలాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డిని ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నేషనల్‌హెడ్‌గా జాతీయ అధ్యక్షులు ప్రవీణ్ చక్రవర్తి శుక్రవారం నియామక పత్రాన్ని ఆదిత్య రెడ్డికి అందజేశారు. ఆదిత్య రెడ్డి ప్రస్తుతం ప్రొఫెషనల్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పెద్ద కుమారుడు, ఆదిత్య రెడ్డి ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ హెల్త్ కేర్ నేషనల్ హెడ్ గా నియమితులు కావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ఏఐపిసి హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ ఆదిత్య రెడ్డి దేశంలోని 28 రాష్ట్రాల్లో విస్తృతంగా ప్రొఫెషనల్ కాంగ్రెస్ కృషి చేయాలని జాతీయ చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి సూచించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఏఐపిసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ ను సమీకరిస్తానని డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకి, ఏఐసిసి లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీకి, అధినాయకురాలు సోనియా గాంధీకి , ఎంపీ ప్రియాంక గాంధీకి, ఏఐపిసి



చైర్మన్ ప్రవీణ్ చక్రవర్తికి డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో గేద మృతి



**మహమ్మదాబాద్ ఫిబ్రవరి 21(జనంసాక్షి):** విద్యుత్ షాక్‌తో గేద మృతి చెందింది ఈసంఘటన మండల పరిధిలోని గాధిర్యాల్ గ్రామంలో చోటు చేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎర్రరాములు తన పొలంలో రోజు మాదిరిగా సాయంకాలం గేదెను కట్టేసి వెళ్లేవాడు శుక్రవారం తెల్లవారుజామున రైతు తన పొలం దగ్గరికి వెళ్లి చూడగా గేద కనిపించకపోవడంతో చుట్టుపక్కల ఉన్న పొలంలో గేదెను వెతుకుతున్న సమయంలో అదే గ్రామానికి చెందిన ఓర్రైతు పొలంలో మేత కోసం వెళ్లి సాటర్ వైరు తగిలి గేద మృతి చెందినట్లు యజమానికి కనిపించింది. సుమారు 60వేల విలువచేసే గేద చనిపోవడంతో రైతుబాధతో వాపయిపోయారు. మృతి చెందిన గేద యజమానిని ఎర్రరాములుని ఆదుకోవాలంటూ ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ



**వీపనగండ్ల, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ క్లాస్మేట్ క్లబ్ సభ్యులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజవర్ధన్ చారి మాట్లాడుతూ క్లాస్మేట్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు వారి అమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉచితంగా పరీక్షప్యాడ్స్ పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. పరీక్ష ప్యాడ్స్ ఉచితంగా పంపిణీ చేసినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ వైద్యులు వరప్రసాద్, ఉపాధ్యాయులు జితేందర్‌గౌడ్, మధుసూదన్, కళావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన రాంపూర్ బీఆర్ఎస్ మాజీ ఉపసర్పంచ్



**చేర్యాల ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచి శేట్టేఓజయ్యతో పాటు బండారి సిద్దయ్య, బండారి మల్లయ్యలు కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య ఆధ్వర్యంలో జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తక్షణమే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్‌తో సాధ్యమని, కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని ఓజయ్య తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య మాట్లాడుతూ.. అర్హులందరికీ 6 గ్యారంటీలు అమలుపరచేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. విపక్షాలు దిక్కుతోచని స్థితిలో ఉండి విమర్శలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందీగ రాకేష్‌కృష్ణ, రంగు శంకర్‌గౌడ్, కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రంగు తిరుపతి గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## దండోరా రాష్ట్రమహాసభలు వాల్‌పోస్టర్ కరపత్రాలు ఆవిష్కరణ



**గద్వాల్ రూరల్ ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో ఈనెల27,28దండోరా రాష్ట్ర మహాసభలు నాగార్జునసాగర్ హెూటల్ హరిత విజయ్ విహార్ నిర్వహించే ఈ మహా సభకు సంబంధించిన వాల్పోస్టర్లు కరపత్రాలను విడుదల చేసిన మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి సగ్గీ సామ్రాట్ ప్రకాష్ మాదిగ,జిల్లా ఇన్చార్జ్ కాశపోగు రవికుమార్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుల ప్రసాద్ మాదిగ,రాజకుమార్ గద్వాల తాలూకా అధ్యక్షులు జాన్ కాసిం హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలి

**సిపిఎం జిల్లా నాయకులు బండపల్లి బాలస్వామి**




**చారకొండ, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చారకొండ- మర్రిపల్లి వరకు నిర్మాణం చేపడుతున్న బైపాస్‌లో ఇండ్లు కోల్పోయిన బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఎం జిల్లా నాయకుడు బండపల్లి బాలస్వామి అన్నారు చారకొండలో రిలే నిరాహారదీక్షలు శుక్రవారం 11వరోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు కోల్పోవడంతో బాధితులు రోడ్డు పాలు అయ్యారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీక్షలలో పాల్గొన్న బాధితులు అశోక్ రెడ్డి, నల్ల రాములమ్మ గ్యార అంతయ్య, సండూరు చిట్టెమ్మ, గుండె బాలనారి, గ్యార లింగమయ్య సుమతమ్మ,, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే



**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 21(జనంసాక్షి):**
పెద్దమందడి మండలం మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులతో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అధ్యాపకులతో మాట్లాడి ఉద్యాన కళాశాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను తయారు చేయాల్సిందిగా ఎమ్మెల్యే వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కళాశాల అసోసియేట్ డీన్ సైదయ్య, అధ్యాపకులు, జడల శంకర స్వామి, జే. శ్రీనివాసులు, షహనాజ్, ఆయా మండలాల కాంగ్రెస్‌పార్టీనాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డైల్‌యువర్‌ఖేడ్ ఆర్టీసీ డిఎంకు మంచి స్పందన




**నారాయణఖేడ్: ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**డైల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమానికి స్పందన లభించింది. డిఎం మల్లేశయ్య ప్రయాణికులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. నారాయణఖేడ్ నుంచి జహీరాబాద్ బస్సులు సమయపాలన పాటించాలని ఆనంద్, ఉమారాణి, శైలజ తెలిపారు. నారాయణఖేడ్ నుంచి నాగూర్ (బి) బస్సును ఉదయం ఎనిమిది గంటలకు కావాలని రామ, సురేఖ, ఐదు మంది టీచర్లు మాట్లాడారు. అలాగే నారాయణఖేడ్ నుంచి శ్రీశైలం పర్మెంటు బస్సు నడపాలని, తోట అంజయ్య, శివ కుమార్,డొప్ప రామకృష్ణారెడ్డి ,డి మల్లారెడ్డి అడిగినారు. నారాయణఖేనుండి వట్ పల్లి రాయపల్లి మీదుగా లింగంపల్లి వరకు బస్సు కావాలని నరసింహారెడ్డి ,రామచందర్ రాయిపల్లి బస్సు నడపాలని కొంతమంది ప్రయాణికులు కోరినారు. అలాగే నారాయణఖేడ్ తడ్కల్ పిట్లం సర్వీసును నడపాలని సర్దార్ రాథోడ్ రాములు, కోరారు.అలాగే నారాయణఖేడ్ వయా బోరంచ, రాయపల్లి, కంకోల్ , సదాశివపేట లింగంపల్లి, వరకు ఉదయం ఎనిమిది గంటలకు పాత బస్సులు కంటిన్యూ చేయాలని, తాజా మాజీ సర్పంచ్ దినకర్,రాజు, మాజీ ఉప సర్పంచ్ రామ్ రెడ్డి ఉపసర్పంచ్ తదితరులు అడిగినారు, డిఎం సమాధానం ఇస్తూ పై అధికారులతో చర్చించి, నిర్ణయం తీసుకుంటామని నారాయణఖేడ్ డి ఎం మల్లేశయ్య తెలిపారు.

## శివ స్వాములకు మజ్జిగ, పండ్లు పంపిణీ

**అచ్చంపేట ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** పట్టణంలోని రక్షిత మహిళా సొసైటీ ఆధ్వర్యంలో శివస్వాములకు మజ్జిగ పంపిణీ పండ్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సొసైటీ సొసైటీ వారు వ్యవస్థాపకురాలు జయమ్మ అధ్యక్షురాలు రాధిక ప్రధానకార్యదర్శి అంజలి కోశాధికారి మాధవి సభ్యులు భారతి జ్యోతి అనిత మంగమ్మ పద్మ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



## పోషకాహారంతోనే ఆరోగ్యం




**ఝరాసంగం, ఫిబ్రవరి21(జనంసాక్షి):** పోషకాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామని ఐకెపి ఎపిఎం టీక్యానాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఝరాసంగంలోని ఐకెపి కార్యలయంలో ఆయా గ్రామాల మహిళ సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరోగ్యమే మహాభాగ్యంగా భావించి ప్రతిఒక్కరూ శుభ్రతను తప్పనిసరిగా పాటించాలన్నారు. బోజనం చేసే ముందు చేతులను పూర్తిగా శుభ్రం చేసుకోవాలన్నారు. చిన్నారులకు వ్యాధులు సక్రమించకుండా పరిసరాల శుభ్రతతో పాటుగా వ్యక్తిగత శుభ్రత కుడా తప్పనిసరన్నారు. ఈకార్యక్రమంలో ఐకెపీ సిసిలు మల్లేషం, యాదయ్య, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు

## రాష్ట్ర వ్యవసాయ కమిషన్‌ను కలసిన డీవీఎంసీ సభ్యుడు




**సంగారెడ్డి, ఫిబ్రవరి 21, (జనంసాక్షి):**
శుక్రవారం రోజు రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు రాముల నాయక్‌ని డీవీఎంసీ సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్ హైదరాబాదులో కలిసారు. జిల్లా రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంతో పాటు, కందిమండలం ఏర్థనూర్ గ్రామ నిరుపేద రైతుల భూములు క్రషర్లకు అక్రమంగా కేటాయించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. క్రషర్లను బంద్ చేసే విధంగా చర్యలు తీసుకొని, వ్యవసాయ భూములపైనే జీవనోపాధి పొందుతున్న రైతులకు అండగా నిలవాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ ద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. నిరుపేద రైతుల భూముల సమస్యలు పరిష్కరించి రైతులకు న్యాయం చేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా కమిషన్ మెంబర్ రాములు మాట్లాడుతూ తక్షణమే సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తూ రైతుల భూసమస్యల పరిష్కరించి, వారి భూములు వాళ్లకు చెంద విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రిన్సిపల్ సెక్రెటరీ రెవెన్యూ సూచించారు.

## నవోదయలో ఘనంగా మాతృభాష దినోత్సవం

**బిజినేపల్లి ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** మండల పరిధిలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారంనాడు అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు తెలుగు భాష విభాగ అధిపతి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మాతృభాషా దినోత్సవ వేడుకలలో ప్రిన్సిపాల్ పి భాస్కర్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈసందర్భంగా రాజేంద్రప్రసాద్ ప్రసంగిస్తూ ప్రపంచంలో ప్రతి ఒక్కరికి వారి వారి మాతృభాష చాలా ముఖ్యమైనదని ఆ మాతృభాషను రక్షించుకోవడం కోసం పరిరక్షించుకోవడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ మన మాతృభాష అయినటువంటి తెలుగును ఎప్పటికీ మరువకూడదని దేశంలో ప్రపంచంలో ఎన్ని భాషలు ఉన్నా ప్రతి ఒక్కరికి వారి మాతృభాషను మించినటువంటి భాష ఉండదని మాతృభాషను ఎప్పటికీ మర్చిపోకుండా దాని పరిరక్షణకు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు ఈసందర్భంగా పలువురు విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో మాతృభాష ప్రాశిష్యాన్ని వివరించారు.




## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**అచ్చంపేట ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** నియోజకవర్గ పరిధిలోని అమ్రాబాద్ మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెడ్ మాస్టర్ కె ఎల్లయ్య అధ్యక్షతన ఈ రోజు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్‌గా అనీస్ ఇర్ఫాన,జాయింట్ కలెక్టర్‌గా నాగలక్ష్మి,డీఈవో గా ముజీబ్, ఎంఇఓగా శివ,హెడ్ మాస్టర్‌గా శరణ్య మరియు ఇతర 30 మంది విద్యార్థులు ఛాత్రోపద్యాయులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమ సందర్భంగా పాఠశాలకు మహనీయుల ఫీట్ ఫ్రేమ్ ఫోటోలు అంబేద్కర్ ఫోటో జక్క బాలకిష్టయ్య, కల్ముల మల్లయ్య ,జ్యోతిరావు పూలే, జయశంకర్ ఇమ్మడి నరహరి సావిత్రీబాయి పూలే ఫోటో (అవుట గోపాల్)మరియు ప్రజయుద్దనౌక గద్దర్‌గారి ఫోటో(జక్కభీమయ్య) బహుకరించారు. వారికి పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం నిర్వహించారు.





## విద్యార్థులకు ఎస్బిఐ సైకిల్‌లా పంపిణీ




**నిజాంపేట్ ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**నిజాంపేట మండలం భారతీయ స్టేట్ బ్యాంక్ నిజాంపేట్ బ్రాంచ్ మేనేజర్ ఎం సురేష్ నిజాంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదిమంది విద్యార్థినిలకు సైకిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్బిఐ మేనేజర్ సురేష్ మాట్లాడుతూ భారతీయ స్టేట్ బ్యాంక్ హైదరాబాద్ సర్కిల్ పరిధిలోని బ్రాంచ్ నుంచి కార్పొరేట్ సామాజిక బాధ్యత సిఎస్ఐఆర్ క్రింద ఈ పాఠశాలకు చెందిన ఇతర గ్రామాల నుంచి వచ్చే పేద విద్యార్థులకు సెలెక్ట్ చేసి ఇస్తున్నాం అన్నారు. ఇట్టి అవకాశాన్ని విద్యార్థిని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. బ్రాంచ్ ద్వారా మా ఉన్నతాధికారులను సంప్రదించి ఇలాంటి సహాయ కార్యక్రమాలు ముమ్ముందు ఇంకా చేయడానికి ముందుంటామన్నారు. పాఠశాల సిబ్బంది మేనేజర్ సురేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ వైస్ ఎంపీపీ సాయిరెడ్డి, మాజీసర్పంచ్ జగదీ శ్వర్ చారి, మాజీ ఉపసర్పంచ్ రామ్ చంద్రరావు , ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు దేవి సింగ్, సత్యనారాయణ, శ్రీనివాస్ బ్యాంక్ సిబ్బంది ఎల్లయ్య,ఆశిక్ పటేల్ ఉన్నారు.

## జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం



**జోగిపేట, ఫిబ్రవరి21(జనంసాక్షి):**జోగిపేట మున్సిపల్ పట్టణంలోని స్థానిక నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు విభాగం ఆధ్వర్యంలో కళాశాలలోని ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు-ఇతిహాసాలకు సంబంధించి ( రామాయణము, మహాభారతము, భాగవతం) అంశాల పైన క్విజ్-ప్రశ్నల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి. రమేష్, వైస్ ప్రిన్సిపాల్ సంధ్యా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగ అధ్యాపకులు టి.విద్యాసాగర్, బి. శివకుమార్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ప్రసన్న హరికృష్ణ గెలుపుకోసం ప్రచారం

**కోహెడ ఫిబ్రవరి 21:( జనంసాక్షి):** డాక్టర్ ప్రసన్న హరికృష్ణను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ టి. జగదీష్ అన్నారు. ప్రసన్న హరికృష్ణను ఎమ్మెల్సీగా గెలిపించుకుంటే రాబోయే రోజుల్లో పట్టభద్రుల కోసం ఆయన ఎన్నో కార్యక్రమాలు చేపట్టి వారికి చేదోడు వాదోడుగా ఉంటారని డా.జగదీష్ అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీని యర్ నాయకులు కొయ్యడ కొమురయ్య, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ తాళ్లపల్లి వెంకటేష్, పోలు శంకర్, బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు, ప్రసన్న హరికృష్ణ టీం కోహెడ మండలం ఇంచార్జ్ కాత శ్రీకాంత్ ,మౌటంప్రదీప్, కోహెడ బీఎస్పీ మండల అధ్యక్షులు వేల్పుల మహేష్, ఉపాధ్యక్షులు చిట్యాల అశోక్ మరియు తదితులు పాల్గొన్నారు.



## ఎల్లాలింగేశ్వర మహారాజ్ జాతర మహెూత్సవంలో ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**
నాగల్ గిద్ద మండల పరిధిలోని ఔదత్ పూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం ఎంతో అంగారంగా వైభవంగా నిర్వహించే ఏళ్లలింగేశ్వర మహారాజ్ జాతర మహెూత్సవం శ్రీ మచ్చేందర్ నాథ్ మహారాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. జాతరలో ఉత్సవాలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గుండె రావు పాటిల్,అనిల్ పాటిల్, వినోద్ పాటిల్,సచిన్ పాటిల్ నాగాల్ గిద్ద యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సంతోష్ అంబాజీ, నర్సింగ్ రావు పాటిల్, హనుమంతు, అంబదాస్, మల్లికార్జున్, మంజునాథ్,గ్రామ పెద్దలు భక్తులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## ప్యాడి క్లీనర్ల ద్వారా ధాన్యాన్ని శుద్ధి చేయాలి

**శివ్వంపేట ఫిబ్రవరి 21 (జనంసాక్షి):**వరి కోతల సమయంలో రైతులందరూ తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విన్సెంట్ వినయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మండల కేంద్రమైన శివ్వంపేట, గోమారం, దొంతి, కొత్తపేట రైతు వేదికలల్లో జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ కుమార్, నర్సాపూర్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి, మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్యలతో కలిసి వరికొత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యంలో తాళ్లు లేకుండా చేసుకోవాలని, పొల్లు, దుమ్ము ఉన్నట్లయితే ప్యాడి క్లీనర్ల ద్వారా ధాన్యాన్ని శుద్ధి చేసిన తర్వాతే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ లు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వెల్టూర్ ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాన్ని బలోపేతం చేసుకుందాం



ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తిబ్యూరోఫిబ్రవరి21(జనంసాక్షి):**పెద్దమందడిమండలంవెల్టూరు గ్రామంలోని ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేసుకుందామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన వెల్టూర్ చేనేత కాలనీలోని ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా సంఘ భవనంలో రగ్గులను తయారుచేస్తున్న చేనేత కార్మికులతో ఎమ్మెల్యే మాట్లాడుతూఈ పారిశ్రామిక సహకార సంఘంలో తయారైన రగ్గులకు తుది మెరుగులు ఇక్కడ ఇవ్వలేకపోతున్నామని దానికోసం హర్యానా వెళ్లవలసి వస్తుందని సంఘం చైర్మన్ వెంకటేష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.అందుకు సనుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఫినిషింగ్ యూనిట్ ఏర్పాటు కోసం నివేదికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి యూనిట్ మంజూరి కోసం ప్రయత్నం చేస్తాన్నారు.కార్మికుల యోగక్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి జిల్లాఅధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి వ్యవసాయ మార్కెట్‌యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భాజాపా ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి



బిజెపి ప్రబారి శ్రీనివాస్

**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 21(జనంసాక్షి):**ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల అలాగే ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మునిపల్లి మండలం భారతీయ జనతాపార్టీ ప్రబారి చీలపల్లి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. పోటీలో ఉన్న బిజెపి బలపరచిన అభ్యర్థులు సి.అంజిరెడ్డి (పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి) శ్రీ మల్క కొమరయ్య (ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి)ని గెలిపించాలని మునిపల్లి మండలంలో ప్రచారం నిర్వహించారు.అనంతరం మునిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. పాఠశాలలోని సమస్యలను కృషి చేస్తామని తెలిపారు.మునిపల్లి మండల బిజెపి ప్రబారి శ్రీనివాస్ ,నాయకులు సంఘయ్య స్వామి, జైపాల్ రెడ్డి, వీరన్న పాటిల్, కృష్ణమూర్తి, ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలరించిన పద్యాలతో

**రణం పద్య పరిమళాలను చాటిన పాఠశాల విద్యార్థులు**

**అలరించిన హరికథ బాలసాహిత్య వేత్త పెందోట**

**చేర్యాల,ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవ సందర్భంగా అర్జునపట్ల గ్రామ పాఠశాల 21 మంది విద్యార్థులు తెలుగుదనం ఉట్టి పడేట్లు తెలుగు భాషకు మకుటం ఆయిన పద్యాలను ఆపకుండా పద్యాలకు పద్యాలే సమాధానంగా పద్యాలతో రణంగా పద్యాలతో రణం సృష్టించారు.మానవరీతి, నీతీ విలువలను జీవన విధమును, కోపం అబద్ధంకూడదని తెలిపే





సంపూర్ణ జీవితాన్ని తెలిపే పద్యాలతో అద్భుతమైన పద్యాలతో రణం ఆవిష్కరించారు. భాషా ప్రక్రియ అయినా హరికథ ద్వారా విద్యార్థీ విష్ణువర్ధన్ భాషా గొప్పతనాన్ని హరికథ అద్భుతంగా ప్రదర్శించాడు. 21 మంది విద్యార్థులు సుమారు 100 పద్యాలను నిరంతరాయంగా నిరాటంకంగా సవాలు ప్రతి సవాలును పద్యాలుగా చదవడం ఇదే ప్రథమం అద్భుతమని ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలసాహిత్య కవి శ్రావణి, సాహిత్య, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పెందోట వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధాన అధ్యాపకులు శ్రీనివాసరావులు అన్నారు. పద్యాలు చదివిన 21 మందిని ఘనసన్మానం చేసారు. పాఠశాల తరపున పెందోటను శాలువ మెమెంటోతో ఘనంగా సన్మానం చేసారు. సుమారు రెండు గంటల పాటు కొనసాగిన ఈ పద్యాలతో రణం తెలుగు భాష ఔన్నత్యాన్ని సౌరభాన్ని చాటారు. పద్యాలతో రణం సృష్టించిన విద్యార్థులకు మేమేంటోలు అందచేసారు. ఇలా పద్యాలతో రణం సృష్టించడం కొత్త సంప్రదాయం అని విద్యార్థులకు పద్యం గొప్పతనాన్ని తెలిపిన మూర్తి సార్ ను అందరూ కొనియాడారు. ఈ పద్యాలతో రణం కార్యక్రమంలో తెలుగు కార్యశాల నిర్వహించగా ఈభాషా ఉత్సవంలో ఉపాధ్యాయులు యశోద, సుదర్శన్‌రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌తో మాట్లాడిన ఎమ్మెల్యే



## పార్కింగ్ వేలం పాట నిలిపివేత

**మెదక్‌జిల్లా బ్యూరో, ఫిబ్రవరి21 (జనంసాక్షి):** తెలంగాణ లోనే ప్రసిద్ధి చెందిన ఏడుపాయల జాతరలో పోతం శెట్టిపల్లి వైపు పార్కింగ్ వేలంపాట నిర్వహించవద్దని జిల్లా కలెక్టర్‌తో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మాట్లాడారు. ఏడుపాయల జాతర 2025 లో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు నిధుల సమీకరణకై పోతంశెట్టిపల్లి వైపు( జాతీయ రహదారి 765డి ) వైపు నుండి వచ్చే వాహనాల పార్కింగ్ రుసుము వసూలు చేసేందుకు పార్కింగ్ వేలం పాట నిర్వహించేందుకు రెండు రోజుల క్రితం పోతంశెట్టిపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రకటన విడుదల చేశారు. దీంతో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని సమ్మక్క సారక్క జాతరలో రైతుల భూములను వినియోగించుకున్నందుకు రైతులకు రుసుము ఇస్తున్నారని , ఏడుపాయల జాతరలో రైతుల భూములకు ఎలాంటి రుసుము చెల్లించడం లేదన్న విషయాన్ని తెలియపరిచారు. గతంలో ఎప్పుడూ పార్కింగ్ వేలంపాట నిర్వహించక పోగా కొత్త సంస్కృతికి తెరలేపడం సరికాదని తెలిపారు. దాంతో కలెక్టర్ మౌఖిక ఆదేశాల మేరకు పార్కింగ్ వేలం పాటను నిలిపివేశారు.

# ఘనంగా స్వయం పాలన దినోత్సవం



**శివ్వంపేట ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** మండల పరిధిలోని దంతాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువు కుంటున్న విద్యార్థులు శుక్రవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు ప్రధానోపాధ్యాయులుగా కే.దీక్షిత్, ఉపాధ్యాయులుగా నందిని,కృతిక, దివ్యజ్యోతి, డీఈవో కే. ప్రదీప్, పిఈటిగా సాకేత్, ఎంపీడీవో గా హన్సిక, ఎమ్మార్వోగా యశ్వంత్‌లు వ్యవహరించారు. స్వయంపాలన దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సత్యం, కవితలు విద్యార్థుల బోధనలను పరిశీలించి, వారికి బహుమతులు అందజేశారు. భవిష్యత్తులో తాము కూడా ఉపాధ్యాయులుగా రాణిస్తామని విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# వింజపల్లి గ్రామంలో జోరుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**కోహెడ ఫిబ్రవరి 21(జనంసాక్షి):** మండలంలోని వింజపల్లి గ్రామంలో ఉమ్మడి కరీంనగర్ - మెదక్ - నిజామాబాద్ - అదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికలు జరుగుతున్న నేథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే యాభై వెయ్యిల ఉద్యోగాలు ఇచ్చిందని మరీ అలాగే ఎన్నో ఏండ్ల నుండి కలగా మిగిలిన టీచర్స్‌ల ప్రమోషన్‌లను కూడా ఎలాంటి అవకతవకలు లేకుండా వారికి ప్రమోషన్ లను ఇచ్చిన చరిత ప్రజాపాలన ప్రభుత్వం అని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు.



# ఉమామహేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** శ్రీశైల క్షేత్రం ఉత్తర ద్వార సన్నిధి ఉమామహేశ్వర సన్నిధిలో శివరాత్రి పర్వది నాన్ని పురస్కరించుకొని గత21 సంవత్సరా లుగా శివమాలధారణ చేసి పాదయాత్ర చేసే స్వాములకు అన్నదాన కార్యక్రమం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నిర్వహిస్తు న్నరు. ఈసందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే దంపతులు ఉమామహేశ్వరుడికి ప్రత్యేకపూజ లు చేశారు.క్షీరాభిషేకం, జలాభిషేకం, పుష్ప అభిషేకాలు నిర్వహించి,అన్నప్రసాదాన్ని తీసు కువచ్చి స్వామివారికి నైవేద్యంగా సమర్పి ంచి,అమ్మవారికి కుంకుమార్చన చేశారు .ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు దంపతు లిద్దరికీ వేదఆశీర్వాదాలు అందించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని దంప తులకు ఇద్దరు స్వయంగా వడ్డించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ సుప్రసిద్ధ ఉమామహేశ్వర క్షేత్రం, మహిమాన్వి తమై నదని ,ఆలయంలోని శివయ్యను అభిషేకిస్తే అనుకున్న కోరికలను నెరవేరుతాయన్నారు .శివరాత్రి ముందు ఈక్షేత్రం భక్తులతో కిట కిటలాడుతుందని, ఇక్కడ గత21 సంవత్స రాలుగా వచ్చిపోయే శివ భక్తులకు అన్నదాన వితరణ చేస్తున్నందుకు తనకు ఎంతో సంతృప్తిగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడుపొద్దు

## కుటుంబాన్ని రోడ్డు పాలు చేయొద్దు
## చేర్యాల సీఐ లక్కేపురం శ్రీను



**చేర్యాల, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డుప్రమాదం జరుగుతే కుటుంబం మొత్తం రోడ్డు పాలవు తున్నారని, కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని మద్యం చేయించి వాహనాలు నడపొద్దని చేర్యాల సీఐ ఎల్. శ్రీను సూచిస్తూ శుక్రవారం చేర్యాల సర్కిల్ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. అనం తరం మద్యం సేవించిన వారితో మద్యం సేవించి వాహనాలు నడప మని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చేర్యాల సీఐ ఎల్. శ్రీను మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీకుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహ నాలు నడపాలని సూచించారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు. రాంగ్ రూట్లో ప్రయాణించవద్దని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారికి కూడా ఇన్సూరెన్స్ వర్తించదని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని, నడిపే వాహనానికి ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలని సూచించారు. కౌన్సెలింగ్ వచ్చిన 22 మందిని విడతలవారీగా కోర్టుకు పంపించడం జరుగుతుందని తెలిపారు.

# శివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు

- జాతరలో ప్లాస్టిక్ వాడకంపై పూర్తిగా నిషేధించాలి
- తాగునీటి వసతి, మరుగుదొడ్ల ఏర్పాట్ల పై ప్రత్యేక దృష్టి సారించాలి
- భక్తుల సంఖ్యకు అనుగుణంగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలి
- ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలి
- వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష

**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 21(జనంసాక్షి):** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని నాలుగు రోజులపాటు జరిగే ఝరాసంఘం కేతకి సంగమేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు.ఝరాసంఘం కేతకి సంగమేశ్వర స్వామి జాతరకు సంబంధించి ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో జాతరలో చేస్తున్న ఏర్పాట్లను అధికారులు కలెక్టర్ వివరించారు. జాతరకు సుమారు రెండు లక్షల పైచిలుకు భక్తులు తెలంగాణ కర్ణాటక మహారాష్ట్ర ల నుండి వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల రద్దీకి అనుగుణంగా జాతర ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. జాతర సందర్భంగా ఆర్టీసీ అధికారులు ఆయా రూట్లలో ప్రత్యేక బస్సు సర్వీస్ లో నడపాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో జాతర కు ప్రజలు వచ్చే మార్గాలలో రోడ్ల మరమ్మత్తు పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. గ్రామీణ మంచినీటి సరఫరా మిషన్ భగీరథ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు తాగునీటి వసతి ఏర్పాట్లు, పంచాయతీ రాజ్ శాఖ తరుపున మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లకు అవసరమైన మరమత్తు పనులు చేపట్టడంతో పాటు తాత్కాలిక మరుగుదొడ్లు సైతం ఏర్పాటు చేయాలని, రన్నింగ్ వాటర్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో జాతరలో శానిటేషన్ పనులు పర్యవేక్షించాలన్నారు జాతర సమయంలో జాతర పూర్తయిన తర్వాత జాతర జరిగిన ప్రదేశం మొత్తం శానిటేషన్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆలయపు సమీపంలో భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని చలువ పందిల్లు ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులకు ఆదేశించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బద్దో బస్తు ఏర్పాటు చేయాలని,నిరంతరం సీసీ కెమెరాలుతో జాతరలో నిఘా ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయాలని, జాతరకు వచ్చే ప్రజల్లో తప్పిపోయిన చిన్నపిల్లల ను వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడం కోసం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి క్యాంపు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతర ప్రదేశాలలో ప్రత్యేక హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది 24 గంటల పాటు క్యాంపులో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని వైద్యధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాతరలో 24 గంటల పాటు విద్యుత్ సౌకర్యం కల్పించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ట్రాన్స్కో సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలను ఎంపిక చేయాలన్నారు. వివిధ మార్గాలలో వచ్చిన భక్తులు పార్కింగ్



చేసుకునేలా ప్రత్యేక స్థలాలను కేటాయించాలని అధికారులకు సూచించారు. భక్తులు ఆలయం వరకు వాహనాల్లో రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆలయం సమీపంలో గ్రామంలోని ప్రధాన రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పోలీస్, రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాతర సందర్భంగా ఆలయ సందర్శనకు వచ్చి వీఐపీలకు, సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో దర్శన ఏర్పాట్లు చేయాలన్నారు.జాతర విధులకు కేటాయించిన సిబ్బంది అందరూ తమ కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించి జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

# ఆ కళాశాలకు ఘనమైన చరిత్ర

- రాజకీయ నాయకులను, విద్యావంతులను తయారుచేసిన ఘనత
- తల్లిదండ్రులు, అధ్యాపకుల, విద్యార్థుల సహకారంతో ఎంతో ఎత్తుకు..
- ఉత్తమ విద్య చక్కటి క్రమశిక్షణతో నేటికీ ఆ ఘనకీర్తి
- చదువుల తల్లి కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల

**చదువుతోపాటు సంస్కారం, విద్యతో పాటు విచక్షణా జ్ఞానం, విజ్ఞానంతో పాటు వివేకాన్ని అందించి విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులలో చక్కటి దేశభక్తిని ప్రేరేపిస్తూ సామాజిక స్పృహను కలిగించి విద్యార్థుల శారీరక, సాహిత్య, సాంస్కృతిక, వైజ్ఞానిక కార్యక్రమాల ద్వారా వారి మానసిక వికాసానికి దోహదపడుతూ పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసాన్ని కలిగించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలో వేస్తున్న అసలైన చదువుల తల్లి, అనురాగాల కల్పవల్లి, విద్యా వెలుగులు విరజిమ్మే విజ్ఞాన జ్యోతి ఈ కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల.**

కల్వకుర్తి ఫిబ్రవరి 21(జనంసాక్షి)





### ఘనమైన కీర్తి

ఈ గాలి పవిత్రం. ఈ మట్టి మహత్వం .ఈ నేల గొప్పతనం. ఎందరో జాతీయ అంతర్జాతీయ ఖ్యాతి గడించిన కవులు కళాకారులు విద్యావేత్తలు, రాజకీయ నాయకులకు పురుడు పోసింది ఈ పుడమి తల్లి. మంచితనం మానవత్వం, మర్యాదలకు మారుపేరు మా కల్వకుర్తి. ఆనాటి దివంగత మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి, దివంగత మాజీ ఎమ్మెల్యే యద్మ కిష్టారెడ్డి, మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, సత్యనారాయణ రెడ్డి, ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంటి రాజకీయ నాయకులకు మందుముల నర్సింగ్ రావు, సురభి శర్మ, గురుకుంట్ల రామి రెడ్డి లాంటి సమరయోధులు, ముకురాల రామ్ రెడ్డి, వెల్దండ రఘుమారెడ్డి, యెన్నం రుక్మాంగత్ రెడ్డి, కసిరెడ్డి వెంకట్ రెడ్డి, రంగాపూర్ యాదగిరి, ముత్యాల కృష్ణయ్య, యువ కవి గోపాల్ లాంటి కవులు ఆనాటి వేపూరి హనుమద్దాసు సరికొండ ధర్మన్న దగ్గరి నుండి ఈనాటి ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న లాంటి వాగ్గేయకారులు ఆచార్య మోహన్ సింగ్ ఆచార్య రుక్నుద్దీన్ షేక్ మహమూద్ లాంటి విద్యావంతులను అందించింది ఈ కల్వకుర్తి ప్రభుత్వ కళాశాల.

### విద్యకు క్రీడలకు స్ఫూర్తి

అపార అనుభవం అంకితభావం కలిగిన అధ్యాపకులు. దీక్ష దక్షత కలిగిన ప్రధానాచార్యులు శ్రీ రామిరెడ్డి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన ఆణిముత్యాలు, జాతి రత్నాల్లాంటి విద్యార్థులు. శాంతినికేతనం లాంటి సకల సౌకర్యాలు కలిగిన సర్వాంగ సుందరమైన కళాశాల భవనం, ఉద్యానవనం లాంటి పచ్చదనంతో కూడిన పర్యావరణం.సువిశాలమైన ఆటస్థలం, ఆహ్లాదకరమైన వాతావరణం ఈ కళాశాల సొంతం. పరిపూర్ణ ప్రయోగశాలల ద్వారా విద్యార్థులకు విద్యా విజ్ఞాన వికాస కేంద్రం ఈ కల్వకుర్తి కళాశాల. ఇంజనీరింగ్ ,మెడికల్ ఉన్నత చదువుల కోసం ఉచిత ఎంసెట్ , కానిస్టేబుల్ కోచింగ్ వి ద్యార్థులకు లోతైన విషయ పరిజ్ఞానం అందించడం కోసం డిజిటల్ క్లాస్ రూమ్ సౌకర్యం సాహిత్య, సాంస్కృతిక, శారీరక, వైజ్ఞానిక, సామాజిక, పర్యావరణ క్రీడా మొదలైన అనేక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి ని సాధించి పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసాన్ని కలిగిస్తున్న ఆదర్శ కళాశాల కల్వకుర్తి ప్రభుత్వ కళాశాల కార్పొరేట్ కాలేజీలకు దీటుగా ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్య అందిస్తున్నది మన కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల.దాతల సహకారంతో 40 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు మహిళా సాధికారత కోసం బాలికా విద్యను ప్రోత్సహిస్తూ ఆడపిల్లలకు మలబార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రత్యేకంగా గత 4 సంవత్సరాలలో 36 లక్షల రూపాయలు అందజేశారు. మిత్ర 85 ఇంటర్ బ్యాచ్ పూర్వ విద్యార్థులచే ప్రతి సంవత్సరం ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్స్ ప్రధానం.జాజాల మేరెడ్డి తిరుపతి రెడ్డి , పసులు లోక్మా రెడ్డి సౌజన్యంతో వేదిక మీద 6 లక్షలతో షెడ్డు నిర్మాణం. జూలూరి రమేష్ 30 వేల సౌజన్యంతో గ్రిల్ గేటు ఏర్పాటు.యద్మ సత్యం 40 వేల సౌజన్యంతో త్రాగు నీటి సంపుతో పాటు ఆఫీస్ లో పది లగ్జరీ చేర్స్. బృంగి ఆనంద్ కుమార్ 50 వేల సౌజన్యంతో మేన్ గేట్ పైన ఆర్చ్ నేమ్ బోర్డు ఏర్పాటు.వాసవి క్లబ్ హరిక్రిష్ణ 30 వేల సౌజన్యంతో ఓవర్ హెడ్ టాంక్ మరియు ఐదు వాషింగ్ ట్యాప్స్ ఏర్పాటు. ఆర్బిఐ ద్వారా 20 వేల సౌజన్యంతో సిసి కెమెరాలు భూషరాజు బాలయ్య 15 వేల సౌజన్యంతో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు. అన్ని తరగతి గదులలో లప్పంతో బ్లాక్ బోర్డుల మరమ్మతులు.మినరల్ వాటర్ ప్లాంట్ రిపేరుతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిలయం మా ఆ కళాశాల. కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల నిరంతరం విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దుతూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నది. అహ్లాదకరమైన వాతావరణం ఆణిముత్యాలు లాంటి విద్యార్థులు ఆదర్శవంతమైన అధ్యాపకులు దీక్షా దక్షత కలిగిన ప్రధాన ఆచార్యులు వెరసి కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల దినదిన ప్రవర్తమానం చెందుతూ ప్రగతి పథంలో దూసుకుపోతునది. చక్కటి యూనిఫామ్,ఐడికార్డులు రాష్ట్ర స్థాయి ర్యాంకింగులతో ఆదర్శ కళాశాలగా వెలుగొందుతున్నది.నిన్నటి నిర్లక్ష్యము రేపటి భవిష్యత్తు విద్యార్థులకు నష్టం కలిగించవద్దనే లక్ష్యంతో భట్టీతో కూడిన ప్రైవేట్ విద్యకు స్వస్తి పలికి నమ్మకంతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల్లో విద్యా విజ్ఞానం చదువు, సంస్కారము ,క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రమశిక్షణ ,దేశభక్తిని విద్యార్థుల్లో పెంపొందిస్తూ కల్వకుర్తి పట్టణ ,గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో, తల్లిదండ్రుల్లో ,ప్రజల్లో ఎంతో విశ్వాసం నమ్మకాన్ని కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల చూరగొంది.మాజీ ప్రిన్సిపాల్ ఎర్రబైరు సురేందర్ రెడ్డి మరియు ప్రస్తుత ప్రిన్సిపాల్ రామిరెడ్డి దృఢమైన సంకల్పంతో సీనియర్ లెక్చరర్ సదానందం గౌడు కృషితో అధ్యాపకులు అంకితభావంతో వాహర్నిశలు కృషి చేస్తూ కళాశాల దినదినాభివృద్ధికి పాటుపడుతు



జిల్లాలోనే అత్యధిక సంఖ్యలో విద్యార్థులు మరియు ఉత్తమ ఫలితాలతో ఈరోజు కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉత్తమ కళాశాలగా ఎదిగింది.

### నమ్మకంతో కూడిన నాణ్యమైన విద్య

కార్పొరేట్ ,ప్రైవేట్ కళాశాలకు దీటుగా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మా కళాశాల భట్టితో కూడిన ప్రైవేటు విద్యకు స్వస్తి పలికి నమ్మకంతో కూడిన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించుటే లక్ష్యంగా ప్రిన్సిపాల్ రామిరెడ్డి కృషి చేస్తున్నారు. కళాశాలలో విద్యా సాంస్కృతిక కార్యక్రమాలతో విప్లవాత్మకమైన మార్పులు చేపట్టారు. రెగ్యులర్ ప్రిన్సిపాల్, లెక్చరర్స్, స్టూడెంట్స్ కళాశాలకు ఖచ్చితంగా టైం ప్రకారం రావడం ప్రార్థన సమయంలో స్టూడెంట్స్ తో న్యూస్ చదివించి సూక్తి చెప్పించడం రెగ్యులర్ గా లెక్చరర్స్ క్లాసులు తీసుకోవడం ప్రతి శనివారం మధ్యాహ్నం డిజిటల్ క్విజ్ కాంపిటీషన్ దేశభక్తుల జయంతి వేడుకలు, డిజిటల్ మ్యాథమెటిక్స్ క్విజ్ విద్యాభివృద్ధికి పాటుపడే ఉత్తమ టీచర్స్ లెక్చరర్స్



ని ఘనంగా సన్మానించుట, స్టడీ అవర్స్ నిర్వహణ , యూనిట్ టెస్టు మార్కులు, స్టూడెంట్స్ అటెండెంట్ రిపోర్టుతో కూడిన స్టూడెంట్స్ ప్రోగ్రెస్ రిపోర్ట్ ని కళాశాల ప్రిన్సిపల్ రామిరెడ్డి అద్యాపకుల సమాలోచన తో తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు అందజేస్తు బైపీసీ,ఎంపీసీ,సీఇసీ, హెచ్ఇసి ,ఒకేషనల్ గ్రూపుల్లో ఫస్ట్ సెకండ్ ర్యాంక్ వచ్చిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. కళాశాలలో చదువుతున్న ప్రతి బాలిక విద్యార్థికి గర్ల్స్ స్టూడెంట్స్ కు ఏడాదికి 10,000 రూపాయలు మలబార్ గోల్డ్ ట్రస్టు నుండి అందజేస్తున్నారు.

### మండే ఎండల్లో ముమ్మరంగా అడ్మీషన్ డ్రైవ్

రోజురోజుకు కార్పొరేట్ ప్రైవేట్ కలెజీల పోటీ ఎక్కువ అవుతున్న సందర్భంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆదేశాలతో అధ్యాపకులు పేద విద్యార్థులకు చక్కటి సమర్థవంతమైన విద్యను అందింప చేయడమే లక్ష్యంగా మండే ఎండల్ని సైతం లెక్క చేయకుండా ఊరూర తిరుగుతూ ముమ్మరంగా అడ్మిషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు . ఒక కళాశాల ప్రారంభమైన మొదటి రోజు నుండి సెకండ్ ఇయర్ క్లాసులు కొనసాగిస్తూ మరొకవైపు విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో నమ్మకం కలిగించేలా మాట్లాడి జిల్లా రాష్ట్ర స్థాయిలో సాధించిన ర్యాంకుల్ని వివరించి విద్యార్థుల్లో సంఖ్యను పెంచేలా ముమ్మురంగా అడ్మిషన్ డ్రైవ్ కొనసాగిస్తారు.

### హరితహారంలో గ్రీన్ గిఫ్ట్ అవార్డు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా డిఐఈఓ వెంకటరమణ ఆలోచనలతో ప్రిన్సిపల్ వేణు , రామిరెడ్డి సహకారంతో పర్యావరణ ప్రకృతి ప్రేమికులు ఉత్తమ లెక్చరర్ అవార్డు గ్రహీత అయిల్ సదానందం గౌడ్ ఆధ్వర్యంలో కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 800 మొక్కలను కళాశాల ఆవరణలో నాటించారు. నాటిన ప్రతి మొక్కకు పాదులు చేసి, నీళ్లు పోసి, ఏపుగా పెరగడానికి యూరియా, పిండి వేసి సామాజిక బాధ్యతగా 100 శాతం మొక్కలను బతికించారు. మండే ఎండల్లో సైతం కరోనా కష్టకాలంలో కూడా అటెండర్ బాలయ్య సహకారంతో చెట్లకు నీళ్లు పట్టినారు. ఈరోజు ఆ చెట్లే స్వచ్ఛమైన ప్రాణ వాయువుని అందిస్తు, చక్కటి నీడనిస్తూ మా కళాశాల విద్యార్థులకు స్టడీ అవర్స్ లో విజ్ఞానాన్ని పంచే బోధివృక్షాలైనాయి. కళాశాలకు గ్రీన్ గిఫ్ట్ అవార్డు వచ్చింది. ఈ విధంగా ఆటల్లో పాటల్లో చదువుల్లో సంస్కారం, దేశభక్తిని పెంపొందించడంలో మన కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆదర్శంగా నిలువడం మనందరికీ ఎంతో సంతోషంగా ఉంది.





# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి

- సహకరించిన డిప్యూటీ సీఎం భట్టి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు ధన్యవాదాలు
- రుణం తీర్చుకోలేనిది.. ఎల్ఆర్ఎస్‌పై హర్షం
- సబ్సిడీ గడువు ఆరు నెలలు పొడిగించాలి : వత్సవాయి రవి
- శ్రీ బాలాజీ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో సి. యం, రెవిన్యూ మంత్రిల చిత్ర పటాలకు పాలాభిషేకం





**ఖమ్మం (జనంసాక్షి) :** ఎల్ఆర్ఎస్ ను ( ల్యాండ్ రెగ్యులేషన్ పథకం ) ప్రకటించటం హర్షనీయం అని, ప్రభుత్వం ఋణం ఎలా తీర్చుకోవాలలో తెలియటం లేదని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి కొనియాడారు. గురువారం నగరంలోని శ్రీ బాలాజీ ఎస్టేట్ ఆధ్వర్యంలో ఎల్ ఆర్ ఎస్ ప్రకటించడంపై ధన్యవాదాలు తెలుపుతూ సభ నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకంఘనంగా నిర్వహించారు. రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అకుంఠిత దీక్షతో ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుందన్నారు. అంతేకాకుండా 25% సబ్సిడీని ప్రకటించటం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అని కొనియాడారు. ఎల్ఆర్ఎస్ వల్ల ప్రజలకు,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు,ఏజెంట్ మిత్రులకు వరంగా మారిందన్నారు. ఎల్ఆర్ఎస్ పథకం కోసం గత నాలుగున్నర సంవత్సరాల నుంచి ప్రజలు రియల్, ఎస్టేట్ వ్యాపారులు ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం విధానం వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనేక రకాల ఇబ్బందులకు గురి అయ్యారని తన ఆవేదన వ్యక్తం చేశారు. దాని ఫలితంగా దాదాపు నాలుగున్నర సంవత్సరాల వ్యాపార కాలం వృధా ప్రయాసగా మారిందని వాపొయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల్లోనే ఎల్ఆర్ఎస్ సమస్యను పరిష్కరించిందని తెలియజేశారు. 25 శాతం సబ్సిడీ ప్రభుత్వం ప్రకటించటం హర్షించదగ్గ అంశమని కానీ ఇలా సబ్సిడీ ప్రకటిస్తారని మీము ఊహించలేదని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని పేర్కొన్నారు. సబ్సిడీ గడువు కాలం మార్చి 31 వరకు ఇవ్వటం తమకే కలిసొచ్చే అంశం అయినప్పటికీ ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న ప్లాట్ల క్రయవిక్రయాలు ఇక ప్రారంభించాల్సి ఉంటుంది. ప్లాట్లు కొన్నవారికి రిజిస్ట్రేషన్ కు గడువు కాలం పడుతుంది కాబట్టి సబ్సిడీ సమయాన్ని మరో ఆరు నెలలు పొడిగించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తద్వారా పెండింగ్లో ఉన్న ప్లాట్ల క్రయవిక్రయాలు ఊపొందుకొని ప్రభుత్వానికి రెవెన్యూ పెరిగిద్దని ఆశించారు. ఇంతటి బృహెత్తర కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు,మంత్రివర్గ ఉప సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొనిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు ఆఫీస్ ఇంచార్జ్ పోగుల రవికుమార్ సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్లు షేక్ తాజుద్దీన్,కాసాని శ్రీశైలం, గాలి నారాయణ,తోట వెంకటేశ్వర్లు, ,బాబురావు,జానీ భాష,వసీం, కళ్యాణ్ చౌదరి, సాయి కిరణ్, శ్రీకృష్ణ,ప్రశాంత్, శ్రీనివాసరావు,మల్లికార్జున్, పిఎన్ఆర్ ఏఎన్ఆర్,రవి కుమార్,కృష్ణ చౌదరి, రజినీకాంత్ చంద్రన్న గౌడ్ ఉపేందర్, సుమన్, అలవాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.






# ప్రైవేటు టీచర్లు, లెక్చరర్ల సమస్యలపై గళమెత్తుతా?

- ప్రతి టీచర్‌కు కనీస వేతనం అందేలా కృషి
- బీమా, హెల్త్ కార్డుల కోసం పోరాడుతా
- బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఒక్క అవకాశం ఇచ్చి, ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రైవేటు స్కూళ్లలో పనిచేసే ఉపాధ్యాయులు, కాలేజీల్లో పనిచేసే లెక్చరర్ల సంక్షేమం కోసం కృషి చేస్తానని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య తెలిపారు. ప్రైవేటు టీచర్లు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని, వారికి కనీస వేతనం అందాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లో ఆయన పలువురు ప్రైవేటు స్కూళ్ల టీచర్లు, లెక్చరర్లతో సమావేశమై మాట్లాడారు. "ప్రైవేటు పాఠశాలలో పనిచేసే వారికి జీవిత బీమా, హెల్త్ కార్డుల సౌకర్యం లేదు. ఎప్పుడైనా అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యా వ్యవస్థలో భాగంగా ఉన్న ప్రైవేటు టీచర్ల సంక్షేమానికి కృషి చేయాలి"అని ఆయన గుర్తు చేశారు. మహిళా ఉద్యోగస్థులకు 180 రోజుల జీతంతో కూడిన ప్రసూతి సెలవుల మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నట్లుగానే తమకు కూడా బీమా సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, కనీస వేతనాలు అందేలా చూడాలని ప్రైవేట్ స్కూల్ టీచర్లు, కాలేజీల లెక్చరర్లు ఎంతో కాలంగా కోరుతున్నారని, ప్రభుత్వాలు వారి మొరను ఆలకించడం లేదన్నారు. తనకు ఓటు వేసి ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే ప్రైవేటు టీచర్లు, లెక్చరర్ల సమస్యలపై మండలిలో పోరాటం చేస్తానని మల్క కొమరయ్య హామీ ఇచ్చారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న 60 శాతం మంది టీచర్లు, లెక్చరర్లు.. ఉద్యోగ భద్రత, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలకు నోచుకోకుండా బతుకు బండిని నెట్టుకొస్తున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు టీచర్ల గోడు వినడం లేదని ఆయన మండిపడ్డారు. ప్రైవేటు కాలేజీలకు సంబంధించిన ఫీజురియింబర్స్ మెంట్, ట్యూషన్ ఫీజులు చెల్లించడంలో కూడా ప్రభుత్వం జాప్యం చేస్తోందని మండిపడ్డారు.

# బీసీల ముద్దుబిడ్డ మల్క కొమరయ్యను గెలిపించాలి

- ఓయూ జాక్ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్
- కొమరయ్యకు మద్దతు తెలిపిన ఉస్మానియా వర్సిటీ జేఏసీ



**హైదరాబాద్/కరీంనగర్ (జనంసాక్షి) :** కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్- మెదక్ బీజేపీ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యను టీచర్లు గెలిపించాలని ఉస్మానియా వర్సిటీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ పిలుపునిచ్చారు. బీసీల ముద్దుబిడ్డ మల్క కొమరయ్యకు ఉస్మానియా వర్సిటీ జేఏసీ తరపున తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీరామ్ మాట్లాడారు. ప్రభుత్వ టీచర్లను ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ సర్కారు ఉన్నా ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ప్రభుత్వ టీచర్లకు సీపీఎస్(కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) కింద 19.5 శాతం ఇవ్వాల్సి ఉన్నా.. రాష్ట్ర ప్రభుత్వం 14 శాతమే చెల్లిస్తూ మోసం చేస్తోందని శ్రీరామ్ మండిపడ్డారు. అయితే, టీచర్లకు ఈ విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని మల్క కొమరయ్యనే తొలుత గుర్తించి.. పలు వేదికలపై ఈ విషయాన్ని లేవనెత్తారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో టీచర్ల సమస్యలపై లోతుగా విశ్లేషణ చేసిన వ్యక్తి మల్క కొమరయ్య మాత్రమేనని శ్రీరామ్ తెలిపారు. 317 జీవో రద్దు, గురుకుల టీచర్లకు నైట్ డ్యూటీల రద్దు, టీచర్లకు ఇతరత్రా పనులు అప్పగించకుండా బోధనకే పరిమితం చేయడం.. ఇవన్నీ జరగాలంటే మల్క కొమరయ్యను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మల్క కొమరయ్యకు 317 డిస్ లోకేటడ్ టీచర్ల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని.., ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం స్పౌజు, మ్యూచువల్, హెల్త్ గ్రౌండ్లో ట్రాన్స్ ఫర్లు చేయమని ఆర్డర్ ఇచ్చి, నేటికీ అనేక శాఖలలో ఉపాధ్యాయులను బదిలీ చేయకుండా వారిని ఇబ్బంది పెడుతోందన్నారు. మల్క కొమరయ్య ఈ విషయంపై పలు వేదికలపై మాట్లాడారని.. టీచర్లను వేధించొద్దని ఆయన చెప్పారని శ్రీరామ్ తెలిపారు. మల్క కొమరయ్య ఎలాంటి ప్రలోభాలకు లొంగని వ్యక్తి అని.. ఆయనను మండలికి పంపి టీచర్ల సమస్యలపై కొట్లాడే వేదికగా చేద్దామని శ్రీరామ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సంఘాలకు చెందిన నేతలు, స్టూడెంట్లు పాల్గొన్నారు.